దిన పత్రిక
తొలి సమయం
గురువారం ,9 - 4 -2026

## పాన్గల్ రోడ్డు, పెబ్బేర్ రోడ్డు వెడల్పు ఎక్కడ?

## ఎప్పుడు?.. చేస్తారా?.. చెయ్యరా?






**తొలి సమయం, వనపర్తి ఏప్రిల్ 08**

అధికారులకు ప్రజాప్రతినిధు లకు అఖిలపక్ష ఐక్యవేదిక సూటి ప్రశ్న? రెండున్నర సంవత్సరాలుగా ఒక్క అడుగు ముందుకు వేయలేదు. ఇరుకు రోడ్లతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు, ప్రమాదాలు జరుగుతున్నాయి.స్వయానా మున్సిపల్ చైర్మన్( ) షాపు ముందు 10 ఫీట్లు ఆక్రమించుకుని వెడల్పుకు అడ్డుపడుతున్నారు.. అక్కడినుండే మొదలు పెట్టండనీ ప్రజలు కోరుతున్నారు.వనపర్తి ప్రజల అరణ్య రోదన పట్టించుకునే నాధుడే కరావయ్యాడు.అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి ఆరోపణ.వనపర్తి లో ఈరోజు ఉదయం రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర కారు యాక్సిడెంట్ అయ్యింది. దానికి కారణం రోడ్డు చిన్నగా ఉండడమే. వనపర్తి లో గోపాల్పేట రోడ్డు, చిట్యాల రోడ్డు నుండి రాజీవ్ చౌక్ వరకు గత ప్రభుత్వంలో 80 శాతం పూర్తయిన రోడ్డు వెడల్పు, ఆ తరువాత ముందడుగు వేయలేదు. పట్టణంలో ప్రతినిత్యం రోడ్డు వెడల్పు కాక ప్రజల ఇబ్బంది పడుతున్నారు. ఎమ్మెల్యే రెండు సంవత్సరాలుగా రోడ్డు వెడల్పు చేస్తాము అంటూ వాకింగ్ చేస్తూ చెబుతూ వస్తున్నారు, కానీ ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు కనుక జిల్లా కలెక్టర్ గారు, ఎమ్మెల్యే గారు పాన్గల్ రోడ్డు, పెబ్బేర్ రోడ్డు ను వెంటనే వెడల్పు చేసి వారికి సంపూర్ణ నష్టపరిహారం ఇచ్చి ప్రజలకు మేలు చేయ గలరని అభ్యర్థిస్తున్నాము.డా సతీష్ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వనపర్తి.

# గొల్లపల్లి సభకు న్యాయస్థానం అనుమతి ఇవ్వడం

# ప్రజాస్వామ్యంలో శుభపరిణామం





**తొలి సమయం, వనపర్తి ఏప్రిల్ 08**

హరీష్ రావు గారి పర్యటనతో ప్రభుత్వ గుండెల్లో గుబులు ప్రజాధనాన్ని కాపాడడానికి గొల్లపల్లి సభ. సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పత్రికా సమావేశములో సభకు న్యాయస్థానం అనుమతి ఇవ్వడం నాయకులకు, అధికారులకు చెంప పెట్టు అని పత్రికా సమావేశంలో పేర్కొన్నారు.సభలు సమావేశాలు ప్రజల ప్రాథమిక హక్కు.14ఏండ్లు శాంతి యుతంగా ఉద్యమం నడిపించాము.సభలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం ఎందుకు బయపడుతుంది.ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం పని చేయాలి. ప్రజాధనం వృథా కాకూడదు అని మా అభిప్రాయం. ప్రజాస్వామ్యంలో నియం తృత్వం పనిచేయదు. వాగ్దానాలు నెరవేర్చడం చేతకాదు కానీ నిరసనను తొక్కివేయడం న్యాయం కాదురైతు దీక్షలకు గౌరవ హరీష్ రావ్ గారి సంఘీభావం. రైతులకు బాసటగా నిలవడానికి ఉద్యమం రాష్ట్ర స్థాయికి తీసుకుపోతాం.సభకు అనుమతించి అకారణంగా అనుమతి రద్దు పోలీస్ అధికారులు చేశారు.ఉద్యమాలు బి.ఆర్.ఎస్ పార్టీకి కొత్తకాదు.ఏనాడు శాంతి భద్రతలకు భంగం కలిగించలేదు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ప్రతిపక్ష బాధ్యత పిల్లి శానార్థాలు పెడితే ఉట్టి తెగిపడదు.ప్రభుత్వానికి ప్రజా సమస్యలు తెలుసుకోవడంలో ఓపిక కావాలి. ప్రతి పక్ష,ప్రజా సంఘాల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ప్రభుత్వ వివక్షతను ప్రశ్నించే మేధావులు ఎక్కడ ఉన్నారు. పోలీస్ అధికారులు ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించడం పద్ధతి కాదు.ప్రభుత్వ పెద్దలు అరాచకానికి పాల్పడుతున్నారు.కె.సి.ఆర్ గారి క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషం.ప్రశ్నించే గొంతుకలను ఆపడం నియంత తనానికి నిదర్శనం 100రోజులు దీక్షలు చేసిన రైతులకు అభినందనలు మీకు మేము అండగా ఉంటాం.ప్రాజెక్టు కట్టాలి అంటే 80శాతం ప్రజలు రాజ్యాంగం ప్రకారం ఏకాభిప్రాయానికి రావాలి.రైతు భరోసా రైతు బీమా,మద్దతు ధర సంక్షేమ పథకాల అమలుతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగు పడింది.భూసేకరణ అనేది ప్రభుత్వానికి సవాల్.తక్కువ ఖర్చుతో బహుళ ప్రయోజనాల కోసం కె.సి.ఆర్ ప్రాజెక్టుల రూపకల్పన జరిగింది.కె.ఎల్.ఏ పథకం 1984లో పుట్టపాగ మహేంద్ర నాథ్ 30లక్షల ఆయాకట్టుకు ప్రయోజనం కలిగే విధంగా రూపొందించండి అని అనేడే వినతి చేశారు.16జూన్ 1983 లో ఎన్.టి.ఆర్ సమగ్ర సర్వే కోసం ఆదేశించారు.కె.ఎల్. ఐ నుండి 2లక్షల 50వేల సాగు కోసం 3రిజర్వాయర్లు కట్టాలని 1998జులైలో చంద్రబాబు శంకు స్థాపన చేశారు.ఏలూరు,గుడిపల్లి,జొన్నాల బొగడ కేవలం 4టి.ఏం.సి సామర్థ్యం మాత్రమే.కె.సి.ఆర్ ఉద్యమంతో ప్రాజెక్టుల పూర్తి కోసం పోరాటం.వై.ఎస్.ఆర్ పోతిరెడ్డి పాడు ద్వారా 55క్యూసెక్కుల నీళ్లు తరలించుకుపోయారు.పాలమూర్ ప్రాజెక్టులను వై.ఎస్.ఆర్ పడావ్ పెట్టారు.ప్రాజెక్టుల కోసం కె.సి.ఆర్ నేతృత్వంలోని ఆరుగురు మంత్రుల రాజీనామాతో పోరాటానికి సిద్ధమైనారు.2800కోట్లతో కె.సి.ఆర్ కె.ఎల్. ఐ 4ఏండ్లలో పూర్తి చేశారు.కె.ఎల్. ఐ కింద 5లక్షల ఎకరాల సాగుకు ప్రజల డిమాండ్ ప్రారంభమైంది.కె.సి.ఆర్ వరద జలాలను 25టి.ఏం.సి ల నుండి 40టి.ఏం.సి లకు పెంచడానికి కృషి చేశారు.40టి.ఎం.సి ల పూర్తి వాడకానికి రిజర్వాయర్లు కు డి.పి.ఆర్ కోసం కె.సి.ఆర్ ఆదేశించారు.అప్పటికే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం ఐయింది. ఎదుల రిజర్వాయర్ ద్వారా 7టి.ఎం.సి ల సామర్థ్యంతో రైతులకు ప్రయోజనం.డి5,డి8 కాలువలను ఆధునీకరించడం ద్వారా మరియు గణప సముద్రం,బుద్దారం ద్వారా మొత్తంగా 2లక్షల సాగు నీళ్లు అందించాం.2018 సెప్టెంబర్ నాడు ప్రభుత్వం గొల్లపల్లి, చీర్కపల్లి రిజర్వాయర్ అవసరం లేదని తిరస్కరించింది. కోడేరు,పానగల్, రెమ్మొద్దుల,వనపర్తి కోసం రామన్న గట్టు రిజర్వాయర్ శంకుస్థాపన చేయడం జరిగింది దీన్ని ఈ ప్రభుత్వం పడావ్ పెట్టింది.అవసరం లేని గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ కోసం 1352ఎకరాల భూసేకరణ చేయడం అవసరమా?ఎదుల రిజర్వాయర్ ప్రతిపాదన జరగక ముందు తాము గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన చేసాను. ఎదుల రిజర్వాయర్ నిర్మాణం తర్వాత గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదనను విరమించు కున్నాం ఇది వాస్తవం. అనివార్యం అయితే భూసేకరణ చేయాలని యూ.పి.ఏ ప్రభుత్వం చట్టం చేసింది. ఈ సమావేశములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్,జగదీశ్వర్ రెడ్డి,రఘుపతి రెడ్డి, మాణిక్యం,వనం.రాములు,వేణు యాదవ్,రఘువర్ధన్ రెడ్డి, దొడ్ల. రాములు,నాగన్న యాదవ్, వెంకట్ సాగర్, సూర్య వశం. గిరి, చిట్యాల. రాము,హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, సయ్యద్.జెమిల్, పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత



**తొలి సమయం పెబ్బేరు ఏప్రిల్ 8**

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటువనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డిరైతుల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.బుధవారం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ప్రారంభించారు.ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ...రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. పెబ్బేరు చుట్టూ పక్కల పరిధిలో మొక్కజొన్న రైతుల సౌకర్యార్థం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సంప్రదించి పెబ్బేరులో మొదటిసారి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు రూ. 2400 మంచి మద్దతు ధర కల్పిస్తోందని, రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలోఆర్డీవోసుబ్రహ్మణ్యం,పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.